365)శ్రీ

ప॥ వారివారికర్మములే వారి జుట్టుకొనగాను । యీరీతి నీవె వారియెఱుక మాన్పితివి ॥

చ॥ హిరణ్యకశిపుపాటు యెఱుగడా రావణుడు । ధరలో వారికి బగ్గై తానూ బొలిసె ।
విరసపు కంసుగతి వినడా ధుర్యోధనుడు । సరుగ దానూ బగ్గై సమసినాడు ॥

చ॥ తెగి మురాసురుజాడ తెలియడా నరకుడు । మొగిసి పోటుకు బోయి మొక్కపోయను ।
సొగిసి సోమకుదెస చూడరా దానవులెల్లా । మగిడి మగిడి పోరి మడిసిరిగాక ॥

చ॥ బలివోయినతెరువు బాణుడు విచారించడా । బలిమి దొడరి భంగపడెగాక ।
యెలమి శ్రీవేంకటేశా యెవ్వరి నేమనవచ్చు । యెలమి నిప్పటివారూ నెఱగరేకాక ॥